నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

పుస్తకమ్ముచదువు,మస్తకమ్ముచదువు,
మార్కులున్న వచ్చు, మార్పు కలుగు
పుస్తకమ్ము బడిన మస్తకమ్ము ధరన
ప్రతి నరునికి గూడ బ్రతుకునేర్పు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 7 | సంపుటి : 4 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 09-05-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


# వణికిస్తున్న..హాంటా!

**కరోనాను మించిన ముప్పు**

- ఈ వైరస్ సోకితే మరణమే
- కూయిజ్ షిప్ ప్రయాణికులకు సోకిన మందులేని మహమ్మారి
- ఎలుక ద్వారా అతి వేగంగా వ్యాప్తి
- భారత్ కు ప్రమాదం లేదన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ

ప్రస్తుతం ప్రపంచ దేశాలను హంట వైరస్ వణికిస్తోంది. ఒక డచ్ క్రూయిజ్ షిప్ లో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు ఈ వైరస్ బారిన పడి మరణించడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ క్రూయిజ్ లో 23 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ప్రయాణికులు ఉండటంతో ఈ వైరస్ అంతర్జాతీయంగా విస్తరించే అవకాశం ఉందా అనే చర్చ మొదలైంది. మరి ఈ హంట వైరస్ అంటే ఏమిటి? దీని వల్ల భారతదేశానికి ఏవైనా ముప్పు పొంచి ఉందా? అనే విషయాలను వివరంగా తెలుసుకుందాం.

న్యూ ఢిల్లీ,

2





## దశాబ్దాలుగా భయం
# గుప్పిట్లో బెంగాల్

- మహనీయుల కలలు సాకారం చేస్తాం
- గో అక్రమ రవాణాకు కళ్లెం వేస్తాం
- చొరబాటు దారులను పూర్తిగా తరిమికొడతాం
- సరిహద్దుల్లో గట్టి నిఘా పెట్టి దేశాన్ని రక్షస్తాం
- కక్షసాధింపు రాజకీయాలకు బిజెపి దూరం
- బిజెపి లెజిస్లేచర్ పార్టీ భేటీలో అమిత్ షా స్పష్టీకరణ

కోల్‌కతా

సోనార్ బంగ్లా కలల సాకారానికి కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలను ఓడిస్తూ తీర్పునిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ఎన్నికల్లో పలు బెదిరింపుల, హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని, తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే చొరబాటుదారులు, గోవుల అక్రమరవాణాకు పూర్తిగా క్లళెం వేస్తామని స్పష్టం చేశారు.

-మిగతా 2 లో

## కొడంగల్‌కు
# కృష్ణా నీళ్లు

**నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా**

లగచర్లకు మహర్దశ పట్టనుందని, త్వరలో ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కృష్ణా నదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్-చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు.కొడంగల్ లో 110 కోట్లతో చేపట్టే శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. పట్టణంలో 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. లగచర్లను ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తామని సీఎం స్పష్టం చేశారు.

- ఎడ్యుకేషనల్ హబ్‌గా లగచర్లను మారుస్తాం..
- వికారాబాద్ - కృష్ణా రైల్వే పనులు త్వరలో ప్రారంభం
- కొడంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి..
  వేంకటేశ్వర స్వామి దేవాలయానికి శంకుస్థాపన
- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ..
- అభివృద్ధిలో అందరూ కలిసిరావాలన్న ముఖ్యమంత్రి



2





## కొడంగల్‌పైనే కాదు..రాష్ట్రంపై
# శ్రద్ధ పెట్టాలి

- బిఆర్ఎస్ ప్రాజెక్టులతో డబ్బులు వృధా చేసింది
- ఎక్కడా కాల్వలు నిర్మించి నీళ్లు పారించలేదు
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

హైదరాబాద్,

రిజర్వాయర్ల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా ఖర్చు చేసినా రైతులకు పూర్తిస్థాయిలో నీళ ఇవ్వలేకపోయారని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. రిజర్వాయర్లు నిర్మించడం మాత్రమే సరిపోదని, నీళ్లు పొలాల వరకు చేరాలంటే కాలువలు కూడా నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రైతులకు ఆశించిన ప్రయోజనం కలగలేదని విమర్శించారు. టీఆర్ఎస్ నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు

-మిగతా 2 లో



## రాష్ట్రంలో దారుణంగా
# క్షీణించిన శాంతిభద్రతలు

- నరగంలో వరుస హత్యలు ఆందోళనకరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు.

-మిగతా 2 లో

# పలు కులాలకు కొత్త పేర్లు

- సామాజిక సంస్కరణకు శ్రీకారం
- తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు
- 'డొమ్మర' ఇకపై 'గడ వంశీయ'గా..
- 'పిచ్చకుంట్ల' ఇకపై 'వంశ రాజ్'గా గుర్తింపు
- గౌరవప్రద నామాలతో పాత కులాలు

2

## చైనాలో ఇద్దరు మాజీ రక్షణ
# మంత్రులకు మరణశిక్ష



2




## మూసీ తొలిదశ పనులకు
# 7,055 కోట్లు

- తొలిదశలో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్
- తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశం
- ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా నిధులు
- కేబినేట్ సబ్‌కమిటీ భేటీలో నిర్ణయం

హైదరాబాద్,

మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్-1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.మూసీ

-మిగతా 2 లో



## బెంగాల్ రాజకీయాల్లో
# బిజెపి శకం

- రాష్ట్ర సిఎంగా సువేందు అధికారి
- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు

కోల్‌కతా,

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత

-మిగతా 2 లో

## ఐపీఎస్ అధికారి భార్యను హత్య చేస్తే
# పట్టుకునే దిక్కు లేదు..

**హైదరాబాద్ పరువు తీసేసిర్రు : హరీష్ రావు**

హైదరాబాద్,

కరీంనగర్‌లో గోల్డ్ షాపులో దొంగలు పడితే.. ఆ బంగారం చోరీ చేసిన దొంగల ఇప్పటికే దేశం విడిచి పారిపోయారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. వాళ్లను పట్టుకోరా అంటే చాత కాదు. పట్టపగలు కరీంనగర్ నడిబొడ్డున కిలోల కొద్దీ దొంగతనం చేసి దేశం విడిచి పారిపోతే వాళ్లను పట్టుకునే తెలివి లేదు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి రాత్రి పోయి రోడ్డుపై నిలబడితే పోకిరీలు వచ్చి ఏ రకంగా ప్రవర్తించారో.. మహిళలపై ఎలా ప్రవర్తిస్తున్నారో ఆమె స్వయంగా సోషల్ మీడియాలో పెట్టారు. అంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎంత దారుణంగా తయారయ్యిందో మనకర్థమవుతోంది.నిన్న హైదరాబాద్ నడిబొడ్డున ఓ సీనియర్ పోలీస్ అధికారి డీజీపీ భార్యను హత్య చేస్తే ఇప్పటివరకు వాళ్లను పట్టుకున్న పరిస్థితి లేదు. ఇంక జాగ్రత్తగా

-మిగతా 2 లో



## రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు

మొదటి తరువాయి

శాంతిభద్రతల క్షీణతపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా, నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. 'పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతిభద్రతలు కుప్పకూలాయని' స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు.

## కొడంగల్‌పైనే కాదు..రాష్ట్రంపై శ్రద్ధ పెట్టాలి

మొదటి తరువాయి

చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆ ప్రాంతానికి తగిన న్యాయం జరగలేదని ఆరోపించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్‌కు 12 సీట్లు ఇచ్చినా అభివృద్ధి పనులు కనిపించలేదని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ప్రకటించాలని ప్రధాని మోదీని డిమాండ్ చేశారు. అలాగే జనగణనలో కులగణన నిర్వహించాలని, రాష్ట్రం పంపిన బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరారు. కృష్ణా నది తెలంగాణలో ప్రవహిస్తున్నప్పటికీ ఆ నీళ్లు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ అభివృద్ధిపైనే కాకుండా రాష్ట్రం మొత్తం అభివృద్ధి బాధ్యత తీసుకోవాలని అన్నారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకే తెలంగాణ రక్షణ సేన ఏర్పడిందని పేర్కొన్న కవిత.. త్వరలో మరో నీటి ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఆ ఉద్యమానికి లక్ష్మీదేవిపల్లి వేదిక కావడం గర్వంగా ఉందని చెప్పారు. ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# పలు కులాలకు కొత్త పేర్లు

**-సామాజిక సంస్కరణకు శ్రీకారం**
**-తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు**
**-'డొమ్మర' ఇకపై 'గడ వంశీయ'గా..**
**-'పిచ్చకుంట్ల' ఇకపై 'వంశ రాజ్'గా గుర్తింపు**
**-గౌరవప్రద నామాలతో పాత కులాలు**

హైదరాబాద్,
తెలంగాణలోని వెనుకబడిన తరగతుల (బీసీ) చిరకాల వాంఛను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలకమైన సామాజిక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. బీసీ కమిషన్ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించిన రాష్ట్ర కేబినెట్, జాబితాలోని కొన్ని కులాల పేర్లను మారుస్తూ మరికొన్నింటికి గౌరవప్రదమైన పర్యాయ పదాలను జోడిస్తూ ఆమోద ముద్ర వేసింది. ముఖ్యంగా సమాజంలో పిలిచేందుకు అసౌకర్యంగా లేదా కించపరిచే విధంగా ఉన్న పదాలను రికార్డుల నుంచి తొలగించి, ఆయా వర్గాల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా కొత్త పేర్లను ఖరారు చేసింది. ఈ మార్పులు తక్షణమే రాష్ట్ర గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారిక రికార్డుల్లో అమల్లోకి రానున్నాయి.

**విప్లవాత్మక మార్పులు**

బీసీ గ్రూప్-ఎ విభాగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా వరుస సంఖ్య 7లో ఉన్న 'డొమ్మర' అనే పదాన్ని తొలగించి, దాని స్థానంలో 'గడ వంశీయ' అనే పేరును ఖరారు చేసింది. అలాగే వరుస సంఖ్య 18లో ఉన్న 'పిచ్చకుంట్ల' అనే పదాన్ని మారుస్తూ, ఇకపై వారిని 'వంశ రాజ్'గా వ్యవహరించాలని నిర్ణయించింది. వీటితో పాటు బుడబుక్కల కులానికి 'శివ క్షత్రియ' అనే పదాన్ని, వీరభద్రీయ కులానికి వారి కోరిక మేరకు 'వీరముష్టి, నెట్టి కోటల' అనే పదాలను పర్యాయపదాలుగా జోడించింది. వన్నార్ అనే పదాన్ని తొలగించి, దాని స్థానంలో 'ధోబీ' అనే పదాన్ని చేర్చడం ద్వారా రజక, చాకలి వర్గాలకు మరింత స్పష్టమైన గుర్తింపును కల్పించింది. అదేవిధంగా బీసీ గ్రూప్-డి విభాగంలో కూడా ప్రభుత్వం సామాజిక స్పృహతో పలు మార్పులు చేసింది. ముఖ్యంగా ఎప్పటి నుంచో వివాదాస్పదంగా ఉన్న 'శూద్ర కులం' అనే పదాన్ని రికార్డుల నుంచి పూర్తిగా తొలగించి, ఆ స్థానంలో 'తమ్మలి (బ్రాహ్మణేతర)'గా పేరు మార్చింది. దీనివల్ల ఆ వర్గానికి ఒక స్పష్టమైన సామాజిక గుర్తింపు లభిస్తుంది. అలాగే వరుస సంఖ్య 5లో ఉన్న 'మేర', 'చిప్పోలు' కులాలకు 'మేరు' అనే పదాన్ని అదనంగా చేర్చింది. ఈ మార్పుల వల్ల విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ కుల ధ్రువీకరణ పత్రాల్లో గౌరవప్రదమైన పేర్లను పొందే అవకాశం ఉంటుంది, ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని బీసీ కమిషన్ అభిప్రాయపడింది.

## బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

మొదటి తరువాయి

బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమాచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపూర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006-09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయి (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది.

## చైనాలో ఇద్దరు మాజీ రక్షణ మంత్రులకు మరణశిక్ష

బీజింగ్
చైనా రక్షణ మంత్రులు గా చేసిన ఇద్దరికీ భారీ శిక్ష వేసింది కోర్టు. గతంలో రక్షణ మంత్రులుగా చేసిన వి ఫెంగీ, లీ షాంగ్‌పు.. మరణశిక్ష విధించింది. అయితే రెండేళ్ల సమయంలో ఎటువంటి అపరాధానికి పాల్పడకుంటే, వారికి జీవితకాల శిక్ష వర్తించనున్నది. అవినీతి కేసులో మిలిటరీ కోర్టు ఈ శిక్షను ఖరారు




చేసింది. ఇద్దరు మంత్రులు గతంలో లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లీ షాంగ్‌పూ లంచాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ 2014 నుంచి అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. సీనియర్ మిలిటరీ, పొలిటికల్ అఫీషియల్స్‌ను ఆయన టార్గెట్ చేస్తున్నారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా అనేక మంది హై ర్యాంక్ ఆఫీసర్లు, మిలిటరీ నేతల్ని కోల్పోవాల్సి వచ్చింది. ఈ ఏడాది జనవరిలో చైనా మిలిటరీ నాయకత్వంలో భారీ మార్పులు జరిగాయి.

# వణికిస్తున్న హాంటా!

మొదటి తరువాయి

న్యూఢిల్లీ,
దచ్ క్రూయిజ్ షిప్ లో ఏం జరిగింది?
ప్రస్తుతం వార్తల్లో నిలిచిన దచ్ క్రూయిజ్ షిప్ లో మొత్తం 23 దేశాలకు చెందిన 149 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ షిప్ బ్రెజిల్, అంగోలా, స్పెయిన్ వంటి దేశాల తీరాల మీదుగా ప్రయాణించింది. ఈ ప్రయాణ సమయంలో ముగ్గురు వ్యక్తులు హంతా వైరస్ లక్షణాలతో మరణించడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. మిగిలిన ప్రయాణికులకు కూడా వైరస్ సోకి ఉండవచ్చనే అనుమానంతో పర్యవేక్షణ పెంచారు. దక్షిణ అమెరికాలో ఆండీస్ వైరస్ అనే హంతా వైరస్ జాతి మనిషి నుంచి మనిషికి వ్యాపిస్తుండటం మరింత భయాందోళన కలిగిస్తోంది.

హంతా వైరస్ అంటే
ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. హంతా వైరస్ అనేది హంటా విరిడే కుటుంబానికి చెందిన వైరస్ ల సమూహం. ఇది ప్రధానంగా ఎలుకలు, చిట్టెలుకల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వైరస్ సోకిన ఎలుకల మూత్రం, లాలాజలం లేదా మలంతో మనుషులకు ప్రత్యక్ష సంబంధం ఏర్పడినప్పుడు ఈ ఇన్ఫెక్షన్ సోకుతుంది. హంతా వైరస్ నేరుగా మనిషి ఊపిరితిత్తులు, గుండెపై ప్రభావం చూపిస్తుంది. అందుకే దీనిని అత్యంత ప్రమాదకరమైన వైరస్ లలో ఒకటిగా




పరిగణిస్తారు.

వైరస్ లక్షణాలు?
హంతా వైరస్ శరీరంలోకి ప్రవేశించిన ఒకటి నుండి ఎనిమిది వారాల తర్వాత లక్షణాలు బయటపడతాయి. ప్రారంభంలో ఇది సాధారణ జ్వరంలాగే అనిపిస్తుంది. ప్రధాన లక్షణాలు ఇవే..
- తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు (ముఖ్యంగా నడుము, తొడలు, వీపు భాగంలో).
-వికారం, వాంతులు, కడుపు నొప్పి.
-వ్యాధి తీవ్రత పెరిగితే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం.

భారతదేశానికి ప్రమాదం ఉందా?
ఈ వైరస్ పట్ల భారతీయులు ప్రస్తుతానికి భయపడాల్సిన పని లేదని నిపుణులు చెబుతున్నారు. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటిది, ఆ క్రూయిజ్ షిప్ ప్రయాణించిన మార్గానికి భారతదేశానికి ఎటువంటి సంబంధం లేదు. ఆ 23 దేశాలు కూడా మనకు చాలా దూరంగా ఉన్నాయి. రెండవది, ఆసియా ఖండంలో కనిపించే హంతా వైరస్ రకాలు మనిషి నుంచి మనిషికి వ్యాపించవు. కేవలం ఎలుకల ద్వారా మాత్రమే చాలా అరుదుగా సోకుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా సామాన్య ప్రజలకు దీనివల్ల పెద్ద ముప్పు లేదని స్పష్టం చేసింది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు: వైరస్ ముప్పు తక్కువగా ఉన్నప్పటికీ, పరిశుభ్రత పాటించడం అవసరం. మీ ఇల్లు లేదా పరిసరాల్లో ఎలుకలు లేకుండా చూసుకోవాలి. ఎలుకల విసర్జితాలు ఉన్న చోట శుభ్రం చేసేటప్పుడు మాస్క్, గ్లౌజులు ధరించడం ఉత్తమం. నిల్వ ఉన్న ఆహార పదార్థాలపై ఎలుకలు వాలకుండా జాగ్రత్త పడాలి. ఏవైనా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.


# దశాబ్దాలుగా భయం గుప్పిట్లో బెంగాల్

మొదటి తరువాయి

పశ్చిమబెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారిని కేంద్రం హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు ప్రకటించారు. 'కాబోయే సీఎం'గా సువేందును అభివర్ణించారు. 'సోనార్ బంగ్లా లక్ష్య సాధన దిశగా పనిచేయడం, బెంగాల్ ప్రజల అంచనాలను నిలబెట్టడం మన బీజేపీ కార్యకర్తలందరి బాధ్యత అన్నారు. కవిగురు రవీంద్రనాథ్ ఠాగూర్ కలలు గన్న భయంలేని, ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించే బెంగాల్ వైపు నేడు మన ప్రయాణం సాగుతోంది' అని అమిత్‌షా అన్నారు. బెంగాల్ లెజిస్లేటివ్ పార్టీ నేత ఎన్నిక పక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర పరిశీలకుడిగా అమిత్‌షా శుక్రవారంనాడు హాజరయ్యారు. ఈ సమావేశంలో సువేందు పేరు ప్రతిపాదనకు రాగా, కొత్తగా ఎంపికైన ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సువేందు అధికారిని బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ నేతగా అమిత్‌షా ప్రకటించారు. ఈనెల 9వ తేదీన కోల్‌కతాలోని బ్రిగేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమంలో బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనుంది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... కమ్యూనిస్ట్ పాలన నుంచి బెంగాల్‌లో భయం, హింసాత్మక వాతావరణం ఉందని, ఇది ఆ తర్వాత తీవ్రంగా మారిందని అమిత్ షా ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో బెంగాల్ ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని అన్నారు. ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా 'సోనార్ బంగ్లా' లక్ష్యంతో ముందుకు సాగుతామని చెప్పారు. బెంగాల్ భయం రహిత సమాజం దిశగా వెళుతుందని అన్నారు. గత 5 దశాబ్దాలుగా బెంగాల్ శాంతిభద్రతలు, ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ పరంగా తీవ్రమైన ప్రతికూల రాజకీయాలను చూసిందని.. బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఇప్పుడు బీజేపీ బాధ్యత అని అన్నారు. బెంగాల్ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేస్తూ, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, శ్రీ అరబిందో, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి వారు కోరుకున్న బెంగాల్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తామని అన్నారు. ఈ విజయం చాలా ముఖ్యమైందని, 1950లో ప్రారంభమైన సైద్ధాంతిక ప్రయాణం నేడు బెంగాల్‌కు చేరుకుందని, శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మస్థలంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరుతుండటం ఒక చారిత్రక ఘట్టమని చెప్పారు. 2014లో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం ఇప్పుడు గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు చేరిందని ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకు బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయని చెప్పారు. ఈ విజయం కోసం 321 మంది బీజేపీ కార్యకర్తలు తమ ప్రాణాలను కోల్పోయారని, ఈ విజయం సులభంగా రాలేదని అమిత్ షా వెల్లడివంచారు. త్రిపుర, అస్సాం, బెంగాల్‌లలో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడటంతో సరిహద్దు భద్రతను మరింత పెరుగుతుందని, అక్రమ రవాణా, చొరబాట్లను కఠినంగా అణిచివేస్తామని ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా చొరబాటుదారుల్ని గుర్తించి వారిని తరిమివేసి, చొరబాటురహిత దేశంగా మారుస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. మమతా బెనర్జీని ఆమె సొంత ఇంటిలో భవానీపూర్‌లో ఓడించి శక్తివంతమైన సందేశాన్ని పంపినట్లు అమిత్ షా చెప్పారు. ఈ విజయంతో బీజేపీపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హింస, కక్షపూరిత రాజకీయాలకు తావు ఉండకూడదని కార్యకర్తల్ని కోరారు. ఉదయం కోల్‌కతా చేరుకున్న అమిత్ షా ప్రఖ్యాత దక్షిణెశ్వర్ కాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సేవల పాల్గొన్నారు.

# కొడంగల్‌కు కృష్ణా నీళ్లు

కొడంగల్,
దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని



నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

# ఐపీఎస్ అధికారి భార్యను హత్య చేస్తే పట్టుకునే దిక్కు లేదు..

మొదటి తరువాయి

ఉండండి అంటూ పోలీస్ కమిషనర్ హైదరాబాద్ స్టేట్‌మెంట్ ఇస్తడు. మేమెట్లాగో జాగ్రత్తగా ఉంటాం. దానికి నువ్వు పోలీస్ కమిషనర్ ఎందుకు..? అని ప్రశ్నించారు. ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి భార్యను హత్య చేస్తే పట్టుకునే దిక్కు లేదు. కరీంనగర్ నడిబొడ్డున దోపిడీ దొంగలు బంగారం ఎత్తుకుపోతే పట్టుకునే దిక్కు లేదు. ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్‌ల మీద దాడి చేస్తే కనీసం ఆపే పరిస్థితి లేదు. ఒక మహిళ అర్ధరాత్రి పూట హైదరాబాద్‌లో నడిచే పరిస్థితి లేదు. కానీ బీఆర్ఎస్ నాయకుల మీద మాత్రం రాజకీయ వేధింపులకు కొదవ లేదన్నారు. కేసుల కేసులు పెట్టి అక్రమ కేసులు చేసి.. అరెస్టుల మీద



అరెస్టులు చేసి జైలు నుంచి బయటకు రాకుండా చేస్తున్నారు. మహిళల రక్షణ ఫెయిలవడంలో అభివృద్ధి చూపిస్తున్నరు. మీరు హైదరాబాద్ పరువు తీసేసిర్రు. ఒకప్పుడు లా అండ్ ఆర్డర్‌లో తెలంగాణ దేశానికి దిక్సూచి. కేంద్రప్రభుత్వం తెలంగాణను అనేక సందర్భాల్లో మెచ్చుకున్నది. మహిళా పోలీస్ కమిషనర్ మంచి ప్రయత్నమే చేయొచ్చు. కానీ పరిస్థితి ఎట్లా ఉందనడానికి అది అద్దం పడుతున్నది. పరిస్థితి తీవ్రతకు కూడా అద్దం పడుతున్నది. హైదరాబాద్‌లో ఎంత దారుణమైన పరిస్థితులున్నాయన్నారు.

## మూసీ తొలిదశ పనులకు 7,055 కోట్లు

మొదటి తరువాయి

పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా ప్రాజెక్టును రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. నదిలోని చెత్తను తొలగించి, రివర్ బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది. వరద నియంత్రణకు రిటైనింగ్ వాల్స్‌ను నిర్మించనున్నారు. మూసీ రెండు వైపులా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణకు డీపీఆర్‌ను తయారీకి నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు వివరాలను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని సబ్ కమిటీ ఆదేశించింది. బస్టాండ్లు, ప్రధాన రోడ్లు, థియేటర్లలో ప్రచార వీడియోలు ప్రదర్శించనున్నారు. 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించడం లక్ష్యంగా నిర్ణయించారు. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక పర్యవేక్షణకు సహకారం తీసుకోనున్నారు. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది.

# పశుసంవర్ధక రంగం బలోపేతమే
# రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధికి పునాది : కెవిఎన్ రెడ్డి





**- కొండారెడ్డిపల్లిలో ఉచిత పశువైద్య గర్భకోశ శిబిరం**



**వంగూర్, మే 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పశుసంవర్ధక రంగం కీలక ఆధారమని, పశువుల ఆరోగ్య పరిరక్షణ ద్వారా రైతు కుటుంబాల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా కొండారెడ్డిపల్లిలో నిర్వహించిన పశువుల ఉచిత గర్భకోశ వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన పశువైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు ఉత్పాదకత పెంపుపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.ప్రతి పశుపాలకుడు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకుని పశువుల సంరక్షణపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. సమయానుకూలంగా వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే నివారించవచ్చని తెలిపారు.శిబిరం నిర్వహణకు కృషి చేసిన పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, పశుపాలకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# వేసవి శిబిరం సద్వినియోగం చేసుకోగలరు

**-ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి.**



**దేవరకొండ మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సమ్మర్ క్యాంప్ ను డిండి మండలంలోని స్థానిక పిఎం శ్రీ మోడల్ స్కూల్ లో వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డి.నారాయణరెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.ఇట్టి సమ్మర్ క్యాంప్ లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ,డాన్స్, సంగీతం, పాటలు నేర్పించడం మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలు నేర్పించడం మరియు క్రియేటివ్ యాక్టివిటీస్, చిత్రలేఖనం, అవుట్డోర్ గేమ్స్ అండ్ ఇండోర్ గేమ్స్ నేర్పించబడును.
ఈ సమ్మర్ క్యాంపు కార్యక్రమం మే 11 నుండి మే 25 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇట్టి సమ్మర్ క్యాంపులో మండలంలోని అన్ని పాఠశాలలోనీ 6వ తరగతి నుండి 9వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు మే 9 2026 శనివారంలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు మరిన్ని వివరాలకు పాఠశాల ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి చరవాణి 9490696989 లేదా డిండి పిఎం శ్రీ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో సంప్రదించగలరని తెలిపారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకున్న మంచిరెడ్డి దంపతులు



**ఇబ్రహింపట్నం, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఇబ్రహింపట్నం మాజీ ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తన సతీమణి ముకుందమ్మతో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దాహం తీర్చడం గొప్ప సంకల్పం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రజల దాహం తీర్చాలనుకోవడం గొప్ప సంకల్పమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కడ్తాల్ పంచాయతీ ద్వారా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పంచాయితీ సెక్రటరీ అల్లాజీ, ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, వార్డు సభ్యులు నూర్జహాన్ జహంగీర్ బాబా, కర్రోళ్ల కృష్ణవేణి రమేష్, ఎర్రోళ్ల రాఘవేందర్, చేగూరి మమత మహేష్, భాను కిరణ్, కొప్పు వసంత పుత్ర కృష్ణ, దుడ్డు పుల్లమ్మ పుత్ర నాగరాజు, మంకీ మహేష్, ముత్తి కృష్ణ, కరంటోడు విజయ్, రవికుమార్ నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, టౌన్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, బీసీ సెల్ పిప్పళ్ల యాదయ్య, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నాయకులు బ్రహ్మచారి, వేణు పంతులు, జహంగీర్ అలీ, చందోజి, శంకర్, రాజేందర్ గౌడ్, వీర రాఘవులు, శ్రీను, లక్ష్మణ్, ప్రవీణ్, రాజు, శ్రీకాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# ఖలీల్ ను పరామర్శించిన చైర్మన్ పత్యనాయక్



**ఆమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎంఏ ఖలీల్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ నేనావత్ పత్యనాయక్ శుక్రవారం ఖలీల్ .ను కడ్తాల్ లోని నివాసంలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించాలని పేర్కొన్నారు.

# స్వీయగణనలో అందరూ భాగస్వాములు కావాలి

**- చైర్మన్ పత్యనాయక్**




**ఆమనగల్లు,**
**మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేశాభివృద్ధికి దిక్సూచి వంటి జనాభా గణనపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్ కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిర్వహించిన 'జనగణన వాక్'లో ఆయన పాల్గొని మాట్లాడారు.. కేవలం పది నిమిషాల్లో మొబైల్ ఫోన్ ద్వారా స్వయం గణన పూర్తి చేసే వెసులుబాటు ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2027 జనగణలో భాగంగా చేపట్టిన స్వీయ గణన గడువు ఈనెల 10తో ముగుస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అనిత శ్రీనివాస్ రెడ్డి, నాగిళ్ల జగన్, ఎర్రవోలు మహేష్, నిరంజన్, సునీత ప్రశాంత్, పుల్లారెడ్డి అనూష శ్రీశైలం, ధోలి మాల్య నాయక్, కాలే యశోదమ్మ వీరయ్య, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖాదర్, అల్లాజీ గౌడ్, మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు ఆర్పీలు మరియు మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ అక్రమాలపై తహసిల్దార్'కు వినతి



**ఆమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి తాలూకాలోని కల్వకుర్తి, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన పలువురు బాధితులు సీఎంఆర్ఎఫ్ నిధుల అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని తెలంగాణ ఉద్యమకారులు తల్లోజు రామకృష్ణ కోరారు. శుక్రవారం బాధితులతో కలిసి ఆమనగల్లు తహసిల్దార్ ఫహీం ఖాద్రి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుని సీఎంఆర్ఎఫ్ కోసం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్‌కు ఒరిజినల్ బిల్లులు ఇచ్చినా సంవత్సరాలుగా ఎటువంటి స్పందన లేదని ఆరోపించారు. ఇటీవల కొన్ని చెక్కులు తప్పుడు ధృవీకరణ పత్రాలతో డ్రా చేసిన ఘటనలపై కడ్తాల్, ఆమనగల్లు పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్ నమోదైనట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో తమ ఫైళ్లపై విచారణ జరిపించాలని తహసీల్దార్ కు కోరారు. 2018 నుంచి 2023 వరకు సీఎంఆర్ఎఫ్ అక్రమాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో అనంత చారి, మారెల్ల మంజుల, జటావత్ అనిత, ఉప్పు మల్లేష్, ఎండి అహ్మద్, సాయమ్మ, భవాని, అంజయ్య, అనూష, మౌనిక, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ నమోదును వినియోగించుకోవాలి

**- ఛైర్మన్ పత్యనాయక్**




**అమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జనగణనలో స్వీయ నమోదును ప్రజలు వినియోగించుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్ కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మేనేజర్ ఆంజనేయులు లతో కలిసి స్వీయ నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పత్యనాయక్ మాట్లాడుతూ.. మే 10వ తేదీ వరకు వెబ్ పోర్టల్ ద్వారా అన్ని కుటుంబాలు ఆన్ లైన్ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. తద్వారా కుటుంబాల వాస్తవ పరిస్థితులతో పాటు సభ్యుల వివరాలు అందుబాటులోకి వస్తాయన్నారు. భవిష్యత్ లో సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వానికి ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.

# అమ్మవారి ఆశీస్సులతో అంతా సుభిక్షంగా ఉండాలి



**ఆమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈదమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పశు సంపద, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలం న్యామతాపూర్ గ్రామంలో ఈదమ్మ మాందాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు వారు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, చేగూరి వెంకటేష్, మండల అధ్యక్షులు బిచ్య నాయక్ గ్రామస్థులు బోదాస్ జంగయ్య, వల్లపు వెంకటేష్, బోదాసు మహేష్, బోదాస్ రవి, వల్లెపు రాజు, గండికోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంప వెంకటేష్ కు శుభాకాంక్షలు వెల్లువ



**ఆమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గంప వెంకటేష్ గుప్తాను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు సింగల్ విండో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ గుప్తాను 8వ వార్డు కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, అనంతుల సైదులు గౌడ్ పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సింగల్ విండో చైర్మన్ ల పదవీకాలం ముగిసినప్పటి నుంచి సంవత్సర కాలం వారిని కొనసాగించి తదనంతరం నామినేట్ ద్వారా భర్తీ చేసేందుకు ప్రయత్నించిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు మళ్లీ న్యాయమే గెలిచిందని రైతుల పక్షాన సింగల్ విండో వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రైతన్నలు ఎన్నిక ద్వారానే పాలకవర్గాన్ని ఎన్నుకునేటట్టు తీర్పు ఇవ్వడంతో పాటు పాలకవర్గాన్ని కొనసాగించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.

## అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా నడవాలి

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**ఆమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, ఆయన సూచించిన మార్గంలో పయనించి నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ సూచించారు. ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన లండం చిన్న జంగయ్య శుక్రవారం పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జంగయ్యను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. సమాజాభివృద్ధి కోసం కొంత మంది నేతలు సూచనలు మాత్రం చేస్తారని, అంబేడ్కర్ అలా కాకుండా ఆచరణలో చూపిన మహనీయులు అని తెలిపారు. చదువు ద్వారానే ప్రపంచవ్యాప్తంగా అంబేడ్కర్ కు ప్రత్యేక గుర్తింపు లభించిందని అందువల్ల ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించాలని, కేవలం చదువు మాత్రమే కాకుండా సామాజిక అంశాలపై పట్టు సాధించాలని, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యువకులు ఈ దిశగా ప్రయత్నం చేయాలని సూచించారు. కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మీసాల రమేష్, జాయింట్ సెక్రెటరీ ఎండి అఫ్సర్, వస్పుల ప్రభు శంకర్, లండం యాదయ్య, లండం అంజయ్య, లండం శివ తదితరులు ఉన్నారు.

## వాహనాలకు ప్రమాదకరంగా మారిన కాల్వర్టు



**పాలకుర్తి, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద ప్రధాన రహదారిపై కాల్వర్టు మధ్యలో ఏర్పడిన భారీ గుంత ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. శుక్రవారం కురిసిన భారీ వర్షంతో గుంత మరింత పెద్దదిగా మారడంతో దారిన పోయే వారు చెట్ల కొమ్మలను అడ్డుగా పెట్టి గుర్తు చేశారు. రాత్రివేళ చీకట్లో గుంత స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఒక కారు బోల్తాపడి ఇద్దరు తీవ్ర గాయాలు పొందగా, మరో రెండు ద్విచక్రవాహనదారులు కూడా గాయపడ్డారు. ఇరువైపులా గోడలు కూలిపోవడంతో కాల్వర్టు మరింత ప్రమాదకరంగా మారింది.ప్రజలు భయాందోళనల మధ్య ప్రయాణం చేస్తూ, అధికారులు వెంటనే స్పందించి కాల్వర్టుకు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు. కాల్వర్టు గుంతతో ప్రజలు ప్రమాద భయంతో ప్రయాణం చేస్తున్నారు.

## పట్టపగలు చికెన్ సెంటర్లో చోరీ



**పాలకుర్తి, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలకుర్తి మండలం కొత్తపల్లి బస్టాండ్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం చికెన్ సెంటర్లో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన నేరేళ్ల సదానందం గత నాలుగేళ్లుగా చికెన్ సెంటర్ నడుపుతూ జీవనోపాధి పొందుతున్నాడు.మధ్యాహ్నం భోజనం కోసం ఇంటికి వెళ్లి తిరిగి వచ్చినప్పుడు కోళ్ల గూడు తాళాలు పగులగొట్టి సుమారు ఐదు వేల రూపాయల విలువైన కోళ్లను దొంగలు అపహరించినట్లు తెలిసింది. ఎండాకాలం కావడంతో పట్టపగలు ఎవరూ లేని సమయాన్ని దొంగలు ఉపయోగించుకున్నారని సదానందం ఆవేదన వ్యక్తం చేశాడు.బసంతనగర్ పోలీసులు గతంలో బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దొంగలు సమయం చూసి చోరీ చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. చికెన్ సెంటర్లో జరిగిన ఈ చోరీతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

## బీసీ ప్రభంజనం సభకు ముఖ్య అతిథిగా ఆర్ కృష్ణయ్య







**ఎల్బీ నగర్,మే 8(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీసీ ప్రభంజనం సభకు ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరు అవుతారని బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఉప్పు సత్యనారాయణ గురువారం ఆర్ కృష్ణయ్య ను కలిసి బీసీ ప్రభంజనం సభకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. బీసీ ఉద్యమ నాయకులు ఆర్ కృష్ణయ్య మే 24 న ఎల్బీనగర్ ఎస్ కె గార్డెన్ లో జరిగే బీసీ ప్రభంజనం సభకు హాజరు అవుతానని హామీ ఇచ్చారు అని ఉప్పు సత్యనారాయణ తెలిపారు.

**బీసీ ఉద్యమాలకు భీష్మాచార్యులు ఆర్ కృష్ణయ్య**

2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సంచలన విజయం

బీసీ ప్రభంజనం సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్న నేపథ్యంలో ఎల్బీనగర్ ప్రాంతంతో ఆర్ కృష్ణయ్యకు ఉన్న అనుబంధం ఆత్మీయమైనది. 2014 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్ కృష్ణయ్య ఎమ్మెల్యే గా పోటీ చేసి సంచలన విజయాన్ని సాధించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నుంచి ఆర్ కృష్ణయ్య టిడిపి అభ్యర్థిగా పోటీ చేసినా కూడా బీసీ అభ్యర్థిగానే గుర్తించి నియోజకవర్గం ప్రజలు అనూహ్యమైన విజయాన్ని అందించారు. ఉమ్మడి రాష్ట్రానికి చెందిన బీసీ సంక్షేమ సంఘాలు బీసీ విద్యార్థి సంఘాలు నాటి ఎన్నికల్లో ఎల్బీనగర్ ను మోహరించారు. అభ్యర్థి ఆర్ కృష్ణయ్య కు సమాచారం కూడా లేకుండానే స్వచ్ఛందంగా వేలాది మంది బీసీ వాదులు ఆర్ కృష్ణయ్య గెలుపు కోసం కృషి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ జాతీయ బీసీ ఉద్యమాలకు ఆర్ కృష్ణయ్య చిరునామాగా మారారు అంటే అతిశయోక్తికాదు. వ్యక్తిగత దూషణలు చేయకుండా వ్యవస్థ లోని లోపాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకోవడం ఆర్ కృష్ణయ్య నైజం. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు ఆర్ కృష్ణయ్య ఎమ్మెల్యే గా ఐదు సంవత్సరాలు సేవలు అందించారు. యాదృచ్ఛికంగా అదే ఎల్బీనగర్ లో జరిగే బీసీ ప్రభంజనం సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. రాజకీయాలకు అతీతంగా మే 24 న ఆదివారం ఉదయం పది గంటలకు ఎల్బీనగర్ ఎస్ కె గార్డెన్ లో బీసీ ప్రభంజనం జరగనుంది. ఈ నేపథ్యంలో బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ ఆర్ కృష్ణయ్య ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ప్రాధాన్యత సంతరించుకుంది. సామాజిక ఉద్యమాలకు, దళిత, బీసీ, బహుజన, తెలంగాణ ఉద్యమాలకు ఎల్బీనగర్ ఎప్పుడూ కూడా వేదికగా నిలబడుతుంది.

అన్ని పార్టీలకు చెందిన బీసీ నేతలు, బీసీ మేధావులు హాజరు కానున్నారు

**-టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్**

బీసీ ప్రభంజనం సభకు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నాయకులు హాజరు అవుతారని టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్ తెలిపారు. అఖిలపక్షం బీసీ నేతలతో పాటు బీసీ విద్యావంతులు, మేధావులు, బీసీ సంఘాలు నేతలు కూడా హాజరు కానున్నారు అని కిషన్ వివరించారు.

# చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాలు అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలోని సింగల్ విండో కార్యాలయ ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచ్ సంధ్య వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ల లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతుకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు మద్దతు ధర రూ. సన్నాళ్లకు రూ. 2389 పైసలు దొడ్డు రకం కింటాలుకు రూ. 2369 ఇవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని రైతులు తేమశాతం వచ్చే విధంగా చూసుకోవాలని తేమశాతం ఉంటేనే గిట్టుబాటు ధరలభ్యమవుతుందని తెలిపారు. వరి ధాన్యం తీసుకువచ్చే రైతుల కోసం అన్ని రకాల ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఎవరు ఇబ్బందులకు గురి కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని కోరారు. వరికి గిట్టుబాటు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి రూ. 500 బోనస్ కూడా ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సింగల్ విండో సీఈఓ పద్మాకర్ రెడ్డి, దేవేందర్, ఇన్చార్జి మహేష్, సర్పంచ్ కరుణాకర్ గౌడ్, ముద్విన్ ఉపసర్పంచ్ నరసింహ, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బేలి వెంకటయ్య, చేగురి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ వినోద్, ముత్యాలు, వెంకటయ్య, సిద్ది గారి సురేష్, గోపాల్, జంగయ్య, రామచంద్రయ్య, నర్సిరెడ్డి, శ్రీను, రమేష్, వెంకటయ్య, సురేందర్, మల్లేష్, వీర కృష్ణయ్య, పొట్టి శ్రీను, యాదయ్య, లక్ష్మయ్య, సురేందర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

### ప్రజా పాలనలో పంట కొనమని రైతులు

## రోడ్డెక్కాల్సిన పరిస్థితి నెలకొంది

**ఆందోళన చేస్తున్న రైతుల కు మద్దతు తెలిపిన మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి**



**మిడ్జిల్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జడ్చర్ల పత్తి మార్కెట్ లో కొనుగోలు చేసిన మొక్కజొన్న పంటను గోదాంలకు తరలించకుండా,కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ సర్కార్ పై మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి మండిపడ్డారు.జడ్చర్ల గంగాపూర్ వద్ద 167 వ జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులకు మాజీ మంత్రి మద్దతు మద్దతు తెలుపుతూ ధర్నాలో రైతులతో కలిసి రోడ్డు పై కూర్చున్నారు.ఐదు రోజుల క్రితం అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇవాళ మరోసారి అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాగసాల గోదాం దగ్గరకి నలభై ట్రాక్టర్ లు తీసుకెళితే నాలుగు ట్రాక్టర్లు మాత్రమే అన్ లోడ్ చేయడంతో మిగతా వారు రాత్రంతా అక్కడే ఉండాల్సి వచ్చిందన్నారు. జడ్చర్ల మార్కెట్లో ఉన్న నలభై వేల బస్తాలు వెంటనే గోదాం కు తరలించాలని మాజీ మంత్రి.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయన్నారు.మొక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.పంట ఎంత సాగు చేశారు,దిగుబడి మీద అంచనా లేకపోవడం,గన్ని బ్యాగులు, హమాలీలు, లారీలు,గోదాం వంటి అంశాలపై ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని విమర్శించారు.ఇటువంటి చేతగాని ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం సమస్య పరిష్కారం చేయకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందన్నారు.రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## టీజేఎస్ నాల్గవ ప్లీనరీని విజయవంతం చేయాలి



**నల్లగొండ, మేం 8 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మే 12న జలవిహార్ హైదరాబాదులో నిర్వహించే తెలంగాణ జన సమితి ప్లీనరీ విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి ఉద్యమకారులను కార్యకర్తలను కోరినారు. ప్లీనరీకి సంబంధించిన ప్రచార కరపత్రము నేడు జిల్లా కేంద్రంలో విడుదల చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్లీనరీలో బీసీ రిజర్వేషన్లు, నిరుద్యోగ, కార్మిక, రైతాంగ, ఉద్యోగ, పెన్షనర్ల , ఉద్యమకారుల సంక్షేమంపై సమస్యలపై చర్చ జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తితో ప్రజలను సంఘటన చేస్తూ టీజేఎస్ ముందుకు సాగుతుందని ఈ తోవలో భాగంగా గతాన్ని సమీక్షించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించుకొని ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు పులి పాపయ్య, జిల్లా కార్యదర్శులు ఎల్ క్రాంతి కుమార్, వై పాపిరెడ్డి ,కే కిరణ్ జేఏసీ నాయకులు తోట నరసింహ చారి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తాలు పేరుతో రైతులను

# దోచుకోవడం ఆపాలి

**రైతు సమస్యలు పరిష్కరించాలని 11న కలెక్టరేట్ ధర్నా:ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**




**తిప్పర్తి ,మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తాలు పేరుతో రైతులను దోచుకోవడం ఆపాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన ట్రాన్స్పోర్ట్ లారీలు సకాలంలో వచ్చే విధంగా చూడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం తిప్పర్తి మండల కమిటీ సమావేశం తిప్పర్తిలో నర్రా రాఘవరెడ్డి భవన్ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై, సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తాలు పేరుతో రైతుల దగ్గర నుంచి బస్తాకు కిలో అదనంగా కాంటా పెడుతున్న లోడ్ అయిన తర్వాత మిల్లుల దగ్గరికి వెళ్ళినప్పుడు తాలు పేరుతో మళ్లీ మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని అన్నారు, దోపిడీని అరికట్టాలని అన్నారు ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, కొంతమంది రాజకీయ నాయకులు తమ ఇష్టానుసారం సీరియల్ పాటించకుండా కాంటాలు వేసి పంపిస్తున్నారని ఆరోపించారు. సెంటర్ ప్రారంభించి 40 రోజులు అవుతున్న 50 శాతం దాన్యం కూడా ఎగుమతి కాలేదని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వరుస క్రమంలో సీరియల్ పాటిస్తూ ధాన్యం కాంటాలు వేయాలని డిమాండ్ చేశారు. లారీలు సకాలంలో ధాన్యానికి సరిపడా రాకపోవడంతో కాంటావేసిన ధాన్యం తరుగు రైతు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం పట్టని ప్రభుత్వంపై ఈనెల 11న జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని రైతాంగం పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మండల కార్యదర్శి మన్నెంబిక్షం ,మండల నాయకులు గండమళ్ళ రాములు, భీమగాని గణేష్, ఆకటి లింగయ్య, దొంగరి వెంకన్న, పోకల శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణనపై అవగాహన ర్యాలీ




**నాగర్‌కర్నూల్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : జనగణన ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ర్యాలీలో అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధికి పునాది వంటిదని, ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ ప్రక్రియ ద్వారా జనాభా, జీవన పరిస్థితులు, విద్య, ఉపాధి, గృహ వసతులు, సామాజిక పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించబడుతుందని తెలిపారు. ఈ గణాంకాల ఆధారంగానే ప్రజా సంక్షేమ పథకాలు రూపుదిద్దుకుంటాయని, అందువల్ల ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, అది కేవలం ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పన కోసమే ఉపయోగించబడుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల అవసరాలను అంచనా వేసి విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, గృహనిర్మాణం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి జనగణన కీలకమని పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సుజాత, డీఈఓ రమేష్ కుమార్, రెవెన్యూ అధికారులు, డీఎంహెచ్వో రవి నాయక్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ఐసి కీర్తిని పెంపొందించడంలో

# కృషి చేసిన రాము చౌహాన్

**-మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.**



**దేవరకొండ మే 08.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** అపురూప సేవలు అందించి ఎల్ఐసి కీర్తి ప్రతిష్టలను పెంపొందించడంతోపాటు ఎల్ఐసి ఏజెంట్ల కార్యాలయ సిబ్బంది పట్ల అతను చూపించిన మంచితనం 10 కాలాలపాటు గుర్తుకుంటుందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. దేవరకొండ ఎల్ఐసి లో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా గత రెండు సంవత్సరాలుగా పనిచేసే బదిలీపై వెళ్తున్న సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ అభినందన సభ శుక్రవారం ఎల్ఐసి కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతూ..... ఇంతటి అభిమానాన్ని చూరగొన్న ఉద్యోగి ఈ రోజుల్లో అరుదుగా ఉంటున్నారని తెలిపారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా అందరినీ సమన్వయం చేసుకుంటూ అందరి అభివృద్ధి కోసం కృషిచేసి మంచి పేరును సంపాదించారని తెలిపారు. వెనుకబడ్డ ప్రాంతం దేవరకొండలో ఎల్ఐసి ఏజెంట్ల అభివృద్ధికి తాను ముందుండి నడిపించారని ఏజెంట్లు చెప్పగా కార్యాలయ సిబ్బంది సైతం తమతో సోదర భావంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించేందుకు కృషి చేశారని తెలిపారు. అటు ఉద్యోగంతో పాటు ప్రజల ఆధార అభిమానాలను చూరగొంటూ పేద ప్రజల కోసం సేవా సంస్థ ద్వారా చేసిన అనేక కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలు మర్చిపోరని తెలిపారు. సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, దేవరకొండ మాజీ మండల అధ్యక్షులు టివి ఎన్ రెడ్డి, కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్, గాజుల రాజేష్, పాషా తదితరులు ఉన్నారు.

## కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**



**వర్ధన్నపేట, మే 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులు, అనుగ్రహం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్ర శివారు కోనారెడ్డి చెరువు కట్ట మీద నూతనంగా నిర్మించబడిన కట్ట మైసమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్య అదితిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం నిర్వాహకులు ఈగ మల్లేశం కు సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ దేవాలయాన్ని అద్భుతంగా నిర్మించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, కౌన్సిలర్ సిలివేరు కుమార స్వామి, తుమ్మల యాకయ్య, అబ్బు ప్రకాష్ రెడ్డి, మార్త సారంగపాణి, పూజారి రఘు, కోనాపురం యాకయ్య, తుమ్మల రవీందర్, సమ్మెట శ్రీనివాస్, నందిపాక భాస్కర్, వేణు, పాలకుర్తి శ్రీకాంత్, కోనాపురం ముత్తయ్య, పుర ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ రెడ్ క్రాస్ డే వేడుకలు







**కరీంనగర్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి జెండా ఎగురవేశారు. అనంతరం ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి, కమిటీ సభ్యులు ఇంజనీర్ కోల అన్న రెడ్డి, ఎలగందుల మునీందర్ పాల్గొన్నారు. అదే రోజు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జన్మదినం సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోల మాలతి, న్యాయవాది కోల సంపత్ రెడ్డి, లిబర్టీ ఇన్సూరెన్స్ ఏరియా మేనేజర్ పి. శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ ఎండీ నసీరిద్దీన్ బ్లడ్ డోనేషన్ చేశారు. సేవా కార్యక్రమాలతో రెడ్ క్రాస్ డేను కరీంనగర్‌లో గుర్తించారు.

### భూపతి రెడ్డికి ఉన్నత

# పదవి కేటాయించాలి

**- కాషారపు వెంకటయ్య**



**వెల్దండ, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వెల్దండ మండలాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడిగా భూపతి రెడ్డిని మాజీ ఉపసర్పంచ్ కాషారపు వెంకటయ్య ప్రశంసించారు. పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, సాధారణ రైతు కుటుంబంలో పుట్టి స్వయంకృషితో ఎదిగిన భూపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్, వైస్ ఎంపీపీగా, రెండు పర్యాయాలు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. మాజీ సర్పంచ్ ముత్యాలయ్య, దివంగత కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి ఆలోచన విధానాలను అనుసరిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో 30 ఏళ్లుగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వెల్దండ ఆదర్శ పాఠశాల, గుండాల ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల, గురుకుల బాలికల పాఠశాల, ఎస్సీ ప్రభుత్వ కళాశాలను వెల్దండకు తీసుకురావడంలో ఆయన కృషి ఉందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేసిన భూపతి రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని నామినేట్ పదవి గాని, ఎమ్మెల్సీ పదవి గాని ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి భూపతి రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని మాజీ ఉపసర్పంచ్ కాషారపు వెంకటయ్య, భయ్యా మల్లయ్య అభిప్రాయపడ్డారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో కృష్ణయ్య



**వెల్దండ, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలోని చెన్నారెడ్డి చెరువులో జరుగుతున్న పూడికతీత పనులను మండల ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించారు. కూలీలు ప్రతిరోజు కొలతల ప్రకారం పనిచేస్తే రోజువారీ కూలీ రూ. 307 లభిస్తుందని ఆయన తెలిపారు. ఎండలు అధికంగా ఉన్నందున ఉదయం 6.30 గంటల వరకు పనికి హాజరై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో నీడ కోసం షెడ్ ఏర్పాటు చేయాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. కూలీల హాజరు ఖచ్చితంగా నమోదు చేయాలని మేట్‌కి సూచించారు. తదుపరి నర్సరీని సందర్శించి మొలకెత్తని విత్తనాల స్థానంలో కొత్త విత్తనాలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, ఎంపీఓ ఈశ్వర్, ఏపీఓ మాధవి, పంచాయతీ కార్యదర్శి అలివేలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పేద ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లికి చెందిన కడారి మంగమ్మ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ కోసం నిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు. కాంగ్రెస్ నాయకులతో విన్నవించడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 5 లక్షల రూపాయల కాపీ వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, వెంకటేశ్వర్లు గౌడ్, మట్ట వెంకటయ్య గౌడ్, ఒగ్గు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సిపిఐ



**మర్రిగూడ, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మర్రిగూడ మండలంలోని కుదబాక్షపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ నాయకులు సందర్శించారు. ఎండల తీవ్రత దృష్ట్యా రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత లేకుండా చూడాలని, తాగునీరు వంటి కనీస వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కళ్యాణ్ యాదగిరి రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడెం పిఏసిఎస్ చైర్మన్‌గా నరసింహ



**మర్రిగూడ, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలో హైకోర్టు తీర్పు మేరకు రైతు సేవ సహకార బ్యాంకు పిఏసిఎస్ చైర్మన్‌గా బాలెం నరసింహ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఈఓ మధు నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలను అప్పగించారు. అనంతరం నరసింహ మాట్లాడుతూ, ఎన్నికలు జరిగే వరకు పాత పాలకవర్గమే కొనసాగుతుందని తెలిపారు. బ్యాంకు అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- కౌన్సిలర్ పాపిశెట్టి రాము
- ఘనంగా మై విలేజ్ మోడల్ విలేజ్ ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకలు



**ఆమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సామాజిక సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. మై విలేజ్ మోడల్ విలేజ్ ఫౌండేషన్ 13వ వార్షికోత్సవ వేడుకలు పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కౌన్సిలర్ పాపిశెట్టి రాము, శృతిలయ కల్చరల్ అకాడమీ అధ్యక్షులు దార్ల చిత్తరంజన్ దాస్ హాజరై జ్యోతి ప్రజ్వల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. మై విలేజ్ మోడల్ విలేజ్ ఫౌండేషన్ గత 13 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా అనేక వేసవి శిక్షణ శిబిరాలు, సాంస్కృతి సాంప్రదాయాలు కార్యక్రమాలు మరియు తల్లిదండ్రుల పాదపూజ, జీవన నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలను వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సమాజ హితం కోసం పని చేసినప్పుడు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో శృతిలయ కల్చర్ అకాడమీ ప్రధాన కార్యదర్శి వనం విజయకుమార్, గంజి భవాని, భార్గవి, మాధురి, అఖిల, శృతి, లయ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎండకాలంలో పశువులను రక్షించుకోవాలి



**ఎలిగేడు, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండలంలోని సుల్తాన్పూర్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రస్తుత ఎండకాలంలో పశువులను వేడి నుండి రక్షించుకోవాలని రైతులకు సూచించారు. పశువులకు నీడ సౌకర్యం కల్పించేందుకు కొట్టాలు వేయాలని, లేకపోతే చెట్ల నీడలో ఉంచాలని సూచించారు. వడదెబ్బ తగిలిన పశువులను గుర్తించి తగిన వైద్యంతోపాటు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. శిబిరంలో 35 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, 29 పశువులకు నట్టల నివారణ మందులు, 5 పశువులకు కృత్రిమ గర్భాధారణ, 95 పశువులకు సాధారణ చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, మండల పశు వైద్యాధికారి ఝాన్సీ, పీఏసీఎస్ చైర్మన్ గోపు విజయబాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్, వెటర్నరీ అసిస్టెంట్ శంకర్, గోపాల మిత్ర పెద్ది సమ్మయ్య, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# తలసీమియాపై అవగాహన


తలసీమియాపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి డాక్టర్ నిస్సి క్రిస్టినా


**ఎలిగేడు, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తలసీమియా దినోత్సవం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ నిస్సీ క్రిస్టీనా మాట్లాడుతూ, గర్భం దాల్చిన ప్రతి మహిళ తప్పనిసరిగా రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల నుండి పుట్టబోయే శిశువుకు జన్యుపరంగా వచ్చే తలసీమియా వ్యాధి నివారణకు హెచ్బీఎల్సీ రక్తపరీక్ష ఎంతో అవసరమని తెలిపారు. రక్తహీనత నుండి రక్షణ పొందేందుకు ఈ పరీక్షలు కీలకమని వివరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు, విద్యలో సమానత్వం కోసం టీపీటీఎఫ్ డిమాండ్




**జయశంకర్ భూపాలపల్లి, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బానోత్ సేవానాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ మాట్లాడుతూ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్) విధానం ఉద్యోగుల జీవిత భద్రతకు పెను ముప్పు అని పేర్కొన్నారు. ఉద్యోగి ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ పొందడం రాజ్యాంగ హక్కు అని, ఈ హక్కును ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీపీఎస్ ఉద్యోగుల డీఏ ఏరియర్స్‌ను వెంటనే ఖాతాల్లో జమ చేయాలని కోరారు. పీఎమ్ శ్రీ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ద్వారా కొద్దిమంది పిల్లలకు మాత్రమే నాణ్యమైన విద్య అందించి, అందరికీ సమాన విద్యను అందించకుండా అసమానతలు పెంచుతున్నారని విమర్శించారు. కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఉపవిద్యాధికారి, ఎంఈవో, డైట్ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. మీజిల్లా అధ్యక్షుడు బానోత్ సేవానాయక్ మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మెకాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, వారిని రెగ్యులరైజ్ చేసి టైమ్ స్కేళ్లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జీరో వన్ జీరో ద్వారా వేతనం పొందని ఉపాధ్యాయులకు డిజిటల్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలోని పండిట్ పీఈటీ పోస్టులను ఉన్నతీకరించి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, నాయకులు అన్నారెడ్డి, పెద్దన్న, అశోక్, మోహన్, శ్రీనివాసరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్లిష్ట శస్త్రచికిత్సలకు నిలయంగా ప్రభుత్వ ఆసుపత్రి



**పెద్దపల్లి, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మడిపల్లి గ్రామానికి చెందిన 18 ఏళ్ల యువతికి ఎడమ మోకాలి పై పెరిగిన ఎముకను తొలగించే క్లిష్ట శస్త్రచికిత్సను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. చిన్న వయసులో శస్త్రచికిత్స సాధ్యం కాకపోవడంతో 18 ఏళ్ల వయసులోనే ఈ చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చు కావడంతో కుటుంబం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించింది. సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మార్గదర్శకత్వంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ వినయ్, అనస్థీషియా నిపుణురాలు డాక్టర్ స్వాతి కలిసి బోన్ ట్యూమర్ తొలగింపు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ వైద్య బృందాన్ని అభినందిస్తూ, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు కేంద్రం, 2డీ ఎకో, లాప్రోస్కోపిక్, యూరాలజీ, రూట్ కెనాల్ వంటి ఆధునిక సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో సానిటేషన్, వాష్‌రూమ్ శుభ్రత వంటి అంశాలపై ఎవరైనా డబ్బులు అడిగితే లేదా సమస్యలు ఎదురైతే నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎమ్ఓ లేదా నేరుగా సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని, అన్ని సేవలు ఉచితమని, లంచం ఇవ్వవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి క్లిష్ట శస్త్రచికిత్సలకు నిలయంగా నిలుస్తోంది.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతుల నిరసన



**గంగాధర, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండలో ధాన్యం తరలింపులో జాప్యం రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. తూకం వేసి సిద్ధంగా ఉన్న వేల బస్తాలు మిల్లర్ల నిర్లక్ష్యం, లారీలు లేకపోవడం వల్ల కొనుగోలు కేంద్రాల్లోనే పేరుకుపోయాయి. నిన్న గాలి దుమారం, వర్షం కారణంగా పాలిథిన్ కవర్లు లేక రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటివరకు కేవలం 10 శాతం ధాన్యం మాత్రమే సేకరించగా, మిగతా ధాన్యం కేంద్రాల్లోనే ఉండిపోయింది. తేమ శాతం 11--12 శాతానికి పడిపోవడంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, స్థానిక నాయకులు రైతులతో కలిసి ఆర్నకొండ డబుల్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. సింగిరెడ్డి మాట్లాడుతూ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిర్లక్ష్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికీ 90 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉండిపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఆర్నకొండ సింగిల్ విండోలో 14,000 బస్తాలు, రాగంపేటలో 6,000 బస్తాలు, దేశాయిపేటలో 800 బస్తాలు, చొప్పదండి పరిధిలో 80,000 బస్తాలు అలాగే ఉండిపోవడం రైతుల ఆవేదనకు కారణమైంది. ధాన్యం తరలింపులో జాప్యం రైతుల కష్టాన్ని మరింత పెంచిందని బీజేపీ నేతలు మండిపడ్డారు.

# నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జిగా బాలాజీ సింగ్ నియామకం



**కల్వకుర్తి, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్‌కు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం నియోజకవర్గ స్థాయిలో సంస్థాగత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయనను నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. పార్టీ బలోపేతం, కేడర్ సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారంలో బాలాజీ సింగ్ సమర్థవంతంగా పనిచేస్తారనే నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసే నాయకత్వం ఆయనకు ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. కల్వకుర్తికి చెందిన నాయకుడికి నిజామాబాద్ రూరల్ వంటి కీలక బాధ్యతలు రావడం పట్ల స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బాలాజీ సింగ్‌కు అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇద్దరు దొంగలు అరెస్ట్

-- బంగారం, వెండి స్వాధీనం



**కరీంనగర్ రూరల్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గత సంవత్సరం జూలై నుండి ఈ నెల 5 వరకు వరుస దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు ఆటో డ్రైవర్లు యం.డి. మహమ్మద్, మహమ్మద్ మెయిన్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. బొమ్మకల్, చింతకుంట ప్రాంతాలకు చెందిన ఈ ఇద్దరు తాగుడుకు బానిసలై రాత్రివేళ తాళాలు పగులగొట్టి ఇళ్లలోకి ప్రవేశించి బంగారం, వెండి వస్తువులను దొంగిలించారు. కొంత బంగారం కరీంనగర్‌లో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బును జల్సాలకు వాడుకున్నారు. మిగిలిన బంగారం, వెండి, మొబైల్ ఫోన్లను నాందేడ్‌లో అమ్ముదామని రైల్వే స్టేషన్‌కు వెళ్లిన సమయంలో పోలీసులు సమాచారం అందుకుని వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 7 తులాలు 3 గ్రాముల బంగారం, 90 గ్రాముల వెండి, రెండు మొబైల్ ఫోన్లు, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం విలువ సుమారు 12 లక్షల రూపాయలుగా అంచనా వేసారు. ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. దొంగలను పట్టుకొని ఆస్తులను రికవరీ చేసిన పోలీసు బృందాన్ని ఏసీపీ అభినందించారు.

### రైతు వారోత్సవాల్లో శాస్త్రవేత్తలతో
# అవగాహన సదస్సు



**గన్నేరువరం, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మాదాపూర్ రైతు వేదికలో రైతు వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాదరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంలోని ముఖ్య అంశాలుగా క్షేత్ర మౌళిక సదుపాయాలు, జీవ ఆవాస అభివృద్ధి, నేల సంరక్షణ, మిశ్రమ పంటల సాగు, పంట మార్పిడి, సేంద్రియ ఎరువుల వినియోగం, కలుపు మరియు చీడపీడల యాజమాన్యం, నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. శాస్త్రవేత్తలు చెప్పిన విధంగా వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సురేందర్ రెడ్డి, ఏఈఓ సాయికుమార్, పాలకేంద్రం అధ్యక్షుడు బండి తిరుపతి, మహిళా రైతులు, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించిన రైతు వారోత్సవం.

### ఇంటర్ బోర్డు విలీనంపై
# పునరాలోచన అవసరం
-రావుల తిరుమల్



**మంథని, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డును విద్యాశాఖలో విలీనం చేసే నిర్ణయంపై ప్రభుత్వం మరోసారి పునరాలోచించాలని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల తిరుమల్ కోరారు. ప్రత్యేకంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ బోర్డు వల్లే తెలుగు విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విలీనం వల్ల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్లు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే రద్దు చేయడం తగదని, పాఠశాలల్లో కళాశాలలను విలీనం చేయడం అనేక సమస్యలకు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ అంశంపై మేధావులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంటర్ బోర్డు విలీనంపై మరోసారి పునరాలోచన చేయాలని రావుల తిరుమల్ సూచించారు.

# బంద్‌ను వ్యతిరేకిస్తున్న బీజేపీ నేతలు



**కరీంనగర్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బంద్‌ను ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సమర్థించేందుకే బిఆర్ఎస్ బంద్‌కు పిలుపునిచ్చిందని ఆయన విమర్శించారు. కౌశిక్ రెడ్డి ప్రభుత్వ అధికారిక క్యాంపు కార్యాలయాన్ని రాజకీయ వేదికగా మార్చుకొని అనవసర వ్యాఖ్యలు చేయడం తప్పని, అలాంటి వ్యాఖ్యలను సమర్థిస్తూ బంద్‌కు పిలుపునివ్వడం శోచనీయమని ప్రవీణ్ రావు అన్నారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, కరీంనగర్ ప్రజలు బంద్‌కు సహకరించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ బంద్‌ను ప్రజలు వ్యతిరేకించాలని బీజేపీ నేతలు పిలుపునిచ్చారు.

### బిజెపి--బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని
# టిఆర్ఎస్ విమర్శలు




**కరీంనగర్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందాలతో కలిసి పనిచేశాయని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆరోపించారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన కోఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో కూడా ఈ రెండు పార్టీలు పరస్పరం సహకరించుకున్నాయని ఆయన తెలిపారు. కోట్ల రూపాయలు చేతులు మారిన విషయం బహిర్గతమైందని, ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతి విమర్శలు సాధారణమని, కానీ వ్యక్తిగత దాడులు, భౌతిక దాడులకు రాజకీయాల్లో స్థానం లేదని హరిప్రసాద్ స్పష్టం చేశారు. కరీంనగర్‌లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. కరీంనగర్‌లో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపి--బిఆర్ఎస్ కుమ్మకాయను టిఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది.

# బీఆర్ఎస్ పిలుపునిచ్చిన బంద్‌కు ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు




**కరీంనగర్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధికారిక క్యాంపు కార్యాలయంపై బీజేపీ చేసిన దాడిని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, పట్టణంలో శాంతి భద్రతలు దిగజారాయని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ పేర్కొన్నారు. బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బంద్‌కు ఫార్వర్డ్ బ్లాక్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రేపు జరిగే బంద్‌లో పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని శేఖర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ బంద్‌కు ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు ప్రకటించింది.

# తలసేమియా దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం




**కరీంనగర్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో మెగా రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. తలసేమియా బాధితులకు నిరంతరం రక్తం అవసరమవుతుండటంతో ఒకరి రక్తదానం మరొకరి ప్రాణదానం అనే నినాదంతో సుమారు నలభై మంది శ్రీనివాస మిత్రులు మరియు వారి స్నేహితులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి, ఇజ్జగిరి శ్రీనివాస్, పైడ శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, పడకంటి శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమాజంలో రక్తదానంపై మరింత అవగాహన కల్పించేందుకు మీడియా విస్తృత ప్రచారం చేయాలని సంస్థ ప్రతినిధులు కోరారు. తలసేమియా బాధితుల కోసం స్వచ్ఛంద రక్తదానం సమాజానికి ప్రేరణగా నిలిచింది.

### రామగుండం మున్సిపల్ కార్యాలయాన్ని
# ముట్టడించిన బీజేపీ కార్యకర్తలు

**రామగుండం, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి జక్కుల నరహరి ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని బీజేపీ కార్యకర్తలు ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసిపేట శివాజీ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో అమలైన ఒక రూపాయి చివరి దశ దహన సంస్కార పథకాన్ని నిలిపివేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ పథకంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న 120 కుటుంబాలు రోడ్డుపై పడిపోయాయని, వెంటనే పథకాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గతంలో పనిచేసిన వారికి చెల్లించాల్సిన రూ.26 లక్షల బిల్లులను వెంటనే విడుదల చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వారం రోజుల్లో బిల్లులు



చెల్లించకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి సోమారపు లావణ్య మాట్లాడుతూ, జనన మరణ ధ్రువీకరణ పత్రాలను అధికారులు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తూ, ప్రజలకు మంచి పాలన అందించేందుకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ ముదిరాజ్, నాయకులు కొండపర్తి సంజీవ్, కొమ్మ శ్రీనివాస్, ఐత పవన్, సిరిసేటి మల్లేష్, అందే రాజ్ కుమార్, బుంగ మహేష్, బూడిద రమేష్, పంగ రవి, కన్నూరి భాస్కర్, సప్ప నాగరాజు, నరేష్ గౌడ్, వేరుకొండ ప్రవీణ్ గౌడ్, మెరుగు శ్రీనివాస్, భాష బోయిన వాసు, ఆకాష్ గౌడ్, అలాగే గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు చల్లా శోభారాణి, కాంపెల్లి రఘు, చుక్కల రాములు, వెలుతురు సరిత రాజయ్య, అరిగేల శ్రావణ్, సిలివేరి అంజి, ఇరుగురాల శివ, పాశం రాజు, ఆడెపు కార్తీక్, చుక్క సాయి ప్రదీప్, లింగాల శంకర్, నాగ సుజశ్రీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పేద ప్రజలకు ఉపశమనం కలిగించే పథకాన్ని పునరుద్ధరించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

# మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ నియామకం



**గన్నేరువరం, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ నియమితులైన సందర్భంగా గన్నేరువరం మండల మున్నూరుకాపు సంఘం నాయకులు హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు గంప వెంకన్న, పుల్లెల లక్ష్మణ్, గొల్లపల్లి రవి, బొడ్డు బాలయ్య, పుల్లెల రాము, పుల్లెల సాయి, పుల్లెల వేణు పాల్గొన్నారు. మున్నూరుకాపు సంఘం నాయకులు బొమ్మ శ్రీరామ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# డీజీపీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భేటీ




**హైదరాబాద్/కరీంనగర్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

తెలంగాణ రాష్ట్ర కొత్త డీజీపీ సీవీ ఆనంద్‌ను చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం గురువారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు అంశాలపై చర్చిస్తూ, ఇటీవల కరీంనగర్‌లో జరిగిన పీఎంజే జ్యువెలర్స్ ఘటనను డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను త్వరగా పట్టుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన వినతి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను అభినందించిన సత్యం, ప్రజల్లో భద్రతా భావం పెంపొందించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. డీజీపీ సీవీ ఆనంద్ సానుకూలంగా స్పందిస్తూ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సత్యం తెలిపారు. పీఎంజే ఘటనపై దర్యాప్తు వేగవంతం చేస్తామని డీజీపీ హామీ ఇచ్చారు.

### డంపింగ్ యార్డులో
# చెలరేగిన మంటలు..
-అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది




**ఆమనగల్లు, మే 08 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డులో శుక్రవారం భారీ మంటలు చెలరేగాయి. మున్సిపాలిటీ సిబ్బంది చెత్తను కాల్చడంతోనే మంటలు వ్యాపించాయని స్థానిక కాలనీవాసులు ఆరోపించారు. మంటలతో దట్టమైన పొగ వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ పుల్లారెడ్డి అనూష శ్రీశైలం సమాచారం అందజేయడంతో కల్వకుర్తి అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డులో చెత్త దహనం చేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు.

# కరీంనగర్ బంద్‌కు ప్రజల సహకారం కోరిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్




**కరీంనగర్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తన క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమని, కానీ కార్యాలయాలపై దాడులు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. దోషులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనకు నిరసనగా శనివారం కరీంనగర్ నగరంలో బంద్‌కు పిలుపునిచ్చారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, బీఆర్ఎస్ శ్రేణులు శాంతియుతంగా బంద్‌లో పాల్గొని సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ బంద్‌ను శాంతియుతంగా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గంగుల పిలుపునిచ్చారు.

## చైనాలో ఇద్దరు మాజీ రక్షణ మంత్రులకు మరణశిక్ష



**బీజింగ్: ,మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చైనా రక్షణ మంత్రులుగా చేసిన ఇద్దరికీ భారీ శిక్ష వేసింది కోర్టు. గతంలో రక్షణ మంత్రులుగా చేసిన వి ఫెంగీ, లీ షాంగ్‌పు.. మరణశిక్ష విధించింది. అయితే రెండేళ్ల సమయంలో ఎటువంటి అపరాధానికి పాల్పడకుంటే, వారికి జీవితకాల శిక్ష వర్తించనున్నది. అవినీతి కేసులో మిలిటరీ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ఇద్దరు మంత్రులు గతంలో లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లీ షాంగ్‌పూ లంచాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ 2014 నుంచి అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. సీనియర్ మిలిటరీ, పొలిటికల్ అఫీషియల్స్‌ను ఆయన టార్గెట్ చేస్తున్నారు. ఆ ఆపరేషన్‌లో భాగంగా అనేక మంది హై ర్యాంక్ ఆఫీసర్లు, మిలిటరీ నేతల్ని కోల్పోవాల్సి వచ్చింది. ఈ ఏడాది జనవరిలో చైనా మిలిటరీ నాయకత్వంలో భారీ మార్పులు జరిగాయి. గతంలో 11 మంది సభ్యులతో శక్తివంతంగా ఉన్న సెంట్రల్ మిలిటరీ కమీషన్‌లో ఇప్పుడు సంఖ్య తగ్గినట్లు తెలుస్తోంది. అవినీతి వ్యతిరేక ప్రచారంతో జిన్‌పింగ్ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరిగింది. అయితే దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌తో లీ షాంగ్‌పూ , వి ఫెంగీ మధ్య ఏవైనా బేధాలు ఉన్నాయో లేదో తెలియదు.

## ఢిల్లీ, హర్యానాల్లో ఉగ్రదాడులకు ఐఎస్ఐ కుట్ర..


### భగ్నం చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ,మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశ రాజధాని ఢిల్లీ, హర్యానా ల్లో భారీ ఉగ్రదాడుల కు పాల్పడేందుకు పాకిస్థాన్ కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నింది. తన లక్ష్యాల జాబితాలో ఢిల్లీ–సోనిపట్ హైవేపై పాపులర్ దాబా, హర్యానాలోని మిలిటరీ క్యాంప్, ఢిల్లీలోని ఓ ప్రముఖ ఆలయం ఉన్నట్లు తెలిసింది. షహజాద్ భట్ మాడ్యూల్‌తో సంబంధం ఉన్న ఆపరేటివ్‌ల ద్వారా ఈ దాడులు జరిపేందుకు ప్లాన్ చేసింది. ఇప్పటికే ఈ గ్యాంగ్‌లో 9 మంది అరెస్టయ్యారు. ఢిల్లీ పోలీసు విభాగంలోని స్పెషల్‌సెల్ అధికారులు వీరిని విచారించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి.నిందితుల్లో ఒకరు ఢిల్లీలోని ఒక ప్రముఖ ఆలయం వద్ద రెక్కీ నిర్వహించారని, అక్కడి ఫొటోలను సోషల్‌మీడియా వేదికల ద్వారా పాక్‌కు చెందిన హ్యాండ్లర్లకు పంపినట్లు గుర్తించారు. ఆలయం వద్ద మోహరించిన సిబ్బంది లక్ష్యంగా కాల్పులు జరిపి, భయాందోళనలు సృష్టించాలని ప్రణాళిక రచించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## నాసిక్ టీసీఎస్ కేసులో నిదా ఖాన్ అరెస్టు


**ముంబై ,మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



నాసిక్‌లోని టీసీఎస్ యూనిట్‌లో మతమార్పిడులు, వేధింపులు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆ కేసులో సస్పెండ్ అయిన టీసీఎస్ ఉద్యోగి, ప్రధాన నిందితురాలు నిదా ఖాన్ ను పోలీసులు పట్టుకున్నారు. గత 25 రోజుల నుంచి ఆమె పరారీలో ఉన్నది. ఛత్రపతి శాంభాజీ నగర్‌లో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అత్యాచార నిందితులకు అండగా నిదా ఖాన్ ఉన్నట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. ఉద్యోగులు ఫిర్యాదులు ఇవ్వకుండా ఆమె అడ్డుకునేదని తేలింది. దీంతో పాటు మతమార్పిడులను కూడా ఆమె ఎంకరేజ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.నాసిక్‌లోని టీసీఎస్ బీపీవో యూనిట్‌లో ఈ ఘటనలు జరిగాయి. నిందితురాలు నిదా ఖాన్‌ను పట్టుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు తీవ్ర నిఘా పెట్టారు. అయితే ముందస్తు బెయిల్ మంజూరీ చేయాలని నాసిక్ కోర్టుకు నిదా ఖాన్ అభ్యర్థన పెట్టుకున్నది. కానీ ఆ బెయిల్ అభ్యర్థనను తిరస్కరించారు. డిజిటల్ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు ఉన్న కారణంగా.. కస్టడీ విచారణ అవసరమని ప్రాసిక్యూషన్ కోర్టులో పేర్కొన్నది. నాసిక్ పోలీసు కమీషనర్ ఆదేశాల ప్రకారం సిట్ బృందం ఈ కేసులో విచారణ కొనసాగిస్తున్నది. ఇస్లాం మతం స్వీకరించేలా నిదా ఖాన్ ప్రోత్సహించిందని, హిజాబ్, బుర్కా ధరించేలా బాధితులను మానసికంగా బ్లాక్మెయిల్ చేసిందని ఆరోపణలు ఉన్నాయి.

## లోయలో భారీ కెంపు ...!

**మయన్మార్ ,మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



మయన్మార్ లో భారీ కెంపు లభ్యమైంది. మాండలే నగరంలోని మొగాక్ ప్రాంతంలో 11 వేల క్యారెట్ల (2.2 కేజీలు) బరువున్న కెంపును గుర్తించినట్లు ఆ దేశ అధికారులు వెల్లడించారు. ఇలా లభ్యమవడం అరుదైన విషయమని చెప్పారు. కాగా మయన్మార్‌లోని మొగాక్ ప్రాంతానికి కెంపుల లోయ అనే పేరు కూడా ఉన్నది. ఆ లోయలో గతంలో కూడా రూబీలు లభ్యమయ్యాయి. 1990లో 496 క్యారెట్లు, 1996లో 21,450 క్యారెట్లు, 2022లో 2,789 క్యారెట్ల బరువున్న రూబీలు ఆ లోయలో లభించాయి. 1996లో దొరికిన రూబీ కంటే ప్రస్తుతం లభ్యమైన రూబీ విలువ ఎక్కువగా ఉండొచ్చని తెలుస్తోంది. అయితే ఆ విలువ ఎంత ఉండొచ్చనేది మాత్రం అధికారులు వెల్లడించలేదు. 2015లో జరిగిన ఒక వేలంలో 25.59 క్యారెట్ల మయన్మార్ రూబీ 30.33 మిలియన్ల డాలర్లు (రూ.286 కోట్లు) పలికింది.

# మే 10న జరిగే పీఎం సభను తెలంగాణ ప్రజలే జయప్రదం చేస్తారు

- -బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ
- సభకు భారీగా తరలి రావడానికి సిద్ధమవుతున్నారు
- -మోదీ సభ నేపథ్యంలో మీడియా సమావేశం..
- -రెండు లక్షలకు పైగా తరలినున్నారని వెల్లడి, దానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం... జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్
- -స్వచ్ఛందంగా ప్రజలే తరలి వస్తారు... రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ ప్రతినిధి, మే 8(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈ నెల 10 తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ సభకు ప్రజలు స్వచ్ఛందంగా భారీగా తరలిరావడానికి ఉత్సాహం చూపుతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. మోదీ సభకు ప్రజలను సమాయత్తం చేసే విషయమై శుక్రవారం వరంగల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అధ్యక్షతన వరంగల్ ఎల్ బీ నగర్ లోని రయాన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజధానిలో నిర్వహించనున్న ప్రధాని సభకు రాష్ట్ర పార్టీ సారథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లు, జిల్లా నుంచి జనసమీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి అనంతరం మీడియాతో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి తెలంగాణ గడ్డపై కాలుపెట్టబోతున్న పీఎం మోదీకి అద్భుతంగా ఘనస్వాగతం పలకడానికి ప్రజలు తండోపతండాలుగా తరలి రావడానికి ఉవ్విళ్లూతున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మోదీ నాయకత్వంలోని బీజేపీ సర్కార్ విడుదల చేస్తున్న నిధుల వరద, చకచకా సాగుతున్న పనులపై మిక్కిలి సంతోషంగా ఉన్న జనం తమ కృతజ్ఞతలు తెలిపి సభను విజయవంతం చేయడానికి కంకణం కట్టుకున్నారని తెలిపారు. దేశ సమగ్రతకు శక్తివంచన లేకుండా శ్రమిస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించడానికి పార్టీలకు అతీతంగా, కులమతభేదాలకు ఆస్కారం లేకుండా జనం రాబోతున్నారని వెంకటరమణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ పక్షాన నిలిచిన విధానం సంతోషంగా ఉందని, రాబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీకే పట్టం దక్కడం ఖాయమని వెంకటరమణ ధీమా వెలిబుచ్చారు.
కాగా, వరంగల్ జిల్లాకు ఇప్పటికే మెగా టెక్స్ టైల్ పార్క్ కోసం బీజేపీ సర్కార్ నిధులు విడుదల చేసిందని గుర్తు చేశారు. అలాగే కాజీపేట–విజయవాడ మూడో లైన్ పనులు, ఉమ్మడి జిల్లా కేంద్రం మీదుగా వెళ్తున్న జాతీయరహదారులకు మోదీ శంకుస్థాపన చేయనున్నారు.

**రెండు లక్షల మంది తరలనున్నారు : బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**
ఈ నెల 10వ తేదీన పరేడ్ గ్రౌండ్ లోజరుగనున్న ప్రధాని నరేంద్ర మోదీ సభకు వరంగల్ జిల్లా నుంచి సుమారు రెండు లక్షల మంది తరలనున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ తెలిపారు. ఈ మేరకు కాజీపేట సహా ఖమ్మం, పెద్దపల్లి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక రైళ్లతో పాటు బస్సులను కూడా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. జిల్లా ప్రజల ఉత్సాహం చూసి మరిన్ని ఏర్పాట్లు కూడా చేస్తున్నట్టు చెప్పారు. ప్రజలంతా ప్రధాని మోదీకి మద్దతుగా నిలవడానికి భారీగా తరలుతారని ఆశిస్తున్నట్టు రవికుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ ప్రజలంతా ప్రధాని మోదీ పనులకు ఆకర్షితులై స్వచ్ఛందంగా మద్దతు తెలపడానికి రాబోతున్నారని తెలిపారు. 10వ తేదీన జరిగే సభలో వరంగల్ జిల్లా బలాన్ని చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జనమంతా పార్టీలకు అతీతంగా ప్రధానికి వెన్నుదన్నుగా నిలవడానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్, రాష్ట్ర నాయకులు మార్టిన్ లూథర్, మురళీకృష్ణ, మాదాసు రాజు, సతీశ్ షా ,సముద్రాల పరమేశ్వర్,జిల్లా ఉపాధ్యక్షులు కందిమల్ల మహేష్,గడల కుమార్, కార్యదర్శిలు కపిల్, వెంకట్రావు,రఘునాథ్ రెడ్డి, కాశీబుగ్గ అధ్యక్షులు అపురూప రజనీష్ తదితరులు పాల్గొన్నారు.


# ఠాకూర్ బాలాజీ సింగ్‌కు అరుదైన గౌరవం

### - అమెరికాలో జరిగే ప్రతిష్టాత్మక టీటీఏ మెగా కన్వెన్షన్‌కు ఠాకూర్ బాలాజీ సింగ్‌కు ప్రత్యేక ఆహ్వానం



**హైదరాబాద్, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చే లక్ష్యంతో అమెరికాలోని తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక మెగా కన్వెన్షన్ నిర్వహించనున్నారు. జూలై 17 నుంచి 19, 2026 వరకు నార్త్ కరోలినా రాష్ట్రంలోని చార్లెట్ నగరంలో ఈ మహాసభలు వైభవంగా జరగనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు ఠాకూర్ బాలాజీ సింగ్‌ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానిస్తూ టీటీఏ ప్రతినిధులు అధికారిక ఆహ్వాన పత్రాన్ని పంపించారు. తెలంగాణ సంస్కృతి, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ ఆహ్వానం అందించినట్లు పేర్కొన్నారు.తెలుగు భాష, తెలంగాణ సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తున్న టీటీఏ సంస్థ అమెరికాలో నివసిస్తున్న తెలుగు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు విద్యార్థులకు సహాయం, సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ మెగా కన్వెన్షన్‌లో ప్రభుత్వ, వ్యాపార, విద్య, కళలు, వినోదం, సామాజిక సేవ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు. ఉత్తర అమెరికా, భారతదేశం సహా పలు దేశాల నుంచి వేలాది మంది తెలుగు ప్రజలు హాజరై తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటనున్నారు.కన్వెన్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఠాకూర్ బాలాజీ సింగ్ ప్రసంగిస్తే సభకు మరింత గౌరవం, ప్రత్యేక ఆకర్షణ చేకూరుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఈ నెల 15 న పారా రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు



**విజయనగరం టౌన్ ,మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 న కాకినాడలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్విమ్మింగ్ పూల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 8 వ జూనియర్, సబ్ జూనియర్ పారా స్విమ్మింగ్ పోటీలు జరుగనున్నాయని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.దయానంద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ .... ఈ పోటీలకు 2009 నుండి 2014 లోపు జన్మించినవారు మాత్రమే అర్హులని అన్నారు. ఈ పోటీల్లో స్త్రీ, పురుష విభాగాలకు సంబంధించి 50, 100, 200 మీటర్లు ఫ్రీ స్టైల్, 50, 100 మీటర్లు బ్యాక్ స్ట్రోక్, 50, 100 మీటర్లు బ్రెస్ట్ స్ట్రోక్, 50, 100 మీటర్లు బటర్ ఫ్లై, 200 మీటర్లు ఇండివిద్యువల్ మెడ్లీ, మిక్స్ 4ఐ100 మీటర్లు ఫ్రీ స్టైల్ రిలే, మిక్స్ 4ఐ50 మీటర్లు మిడ్లీ రిలే పోటీలుంటాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని అన్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి అర్హత, ఆసక్తి ఉన్న పారా స్విమ్మింగ్ క్రీడాకారులు వెంటనే పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇతర వివరాలు కోసం 9849377577 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## కల్వకుర్తి ఎస్సైగా కురుమూర్తి



**వెల్దండ, మే 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి ఎస్సైగా కురుమూర్తిని నియమిస్తూ గద్వాల--జోగులాంబ ఐజీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.వెల్దండ ఎస్సైగా పనిచేస్తున్న ఆయనను కల్వకుర్తికి బదిలీ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో విఆర్‌లో విధులు నిర్వహిస్తున్న గంగిరెడ్డి యుగంధర్ రెడ్డిని వెల్దండ ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.అదేవిధంగా కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డిని నారాయణపేట విఆర్‌కు బదిలీ చేశారు.